విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 08, నవంబర్ 2022

యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: వరి సాగులో యాజమాన్య పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని అనంతపురం డిఆర్‌సి డిడిఏ మద్ది లేటి రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని బొమ్మనహాళ్, ఉద్దేహాళ్, ఉంతకల్లు గ్రామాల్లో వరి, పత్తి, మిరప పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వరి సాగుచేసి పంటల్లో అగ్గి తెగుల్లు ఎక్కువగా సోకిందని, అగ్గితెగులు నివారణకు ట్రైసైక్లోజల్ 0.75గ్రామాలు లేదా ప్రోపోకోనాజల్ 1గ్రాము లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. పత్తి పంటలకు పోలాట్ వ్యాధిని గుర్తించి వ్యాధి నివారణకు ప్లాటాక్స్ కసుకోమైసిన్ 2మిల్లీమీటర్లు, లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. మిరప పంటలో నల్లతామర పురుగు కోసం నీలం రంగు జిగురు అట్టలను ఎకరాకు 25 నుండి 30పెట్టు కోవాలని మిరప సాగు చేసిన సూచించారు. వ్యవసాయ అధికారులు శ్రీనివాసులు, ప్రవీణ్, ఏఈఓ గోపా ల్, ఎంఎ ఈఓ అవినాష్, వీరాంజినేయులు, పాల్గొన్నారు.

నూతన రోడ్లు,మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: పుట్లూరులో నూతన రోడ్లు మరియు దెబ్బతిన్న రోడ్లు వెంటనే మరమత్తు పనులు చెపట్టాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తహాశీల్దార్ సుమతికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ కడవకల్లు నుంచి పుట్లూరు రోడ్డు, ఎర్రగుంటపల్లి నుంచి పుట్లూరు రోడ్డు, తక్కల్లపల్లి రోడ్డు ,మడ్డిపల్లి మడుగు పల్లి రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ రోడ్లపై అనునిత్యం ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తిరుగుతున్న ఈ రోడ్ల గురించి ఏ ఒక్కరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని, కనీసం రోడ్లు మరమ్మత్తు పనులు కూడా చేపట్టక పోవడం దారుణమని, ఈ మధ్యకాలంలో ఈ రోడ్లు బాగా గుంతల ఏర్పడి అనేకమంది బైకులు నుంచి కిందపడి ప్రమాదాలు జరిగి ఆసుపత్రి పాలవుతున్నారని, కొంతమంది కాళ్లు చేతులు ఇరిగి ఇంటికే పరిమితమై ఉన్నారు. కావున రోడ్లు మరమ్మత్తులు చేసి తారు రోడ్లు వేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా తెలియజేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సివస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పెద్దిరాజు, డిహెచ్పిఎస్ మండల అధ్యక్షులు డి పెద్దన్న, రైతు సంఘం నాయకులు,పెద్ద కొండయ్య,శివ,చేతి వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు ఓబుళపతి,చిన్న ఆంజనేయులు,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన ప్రతి రైతుకు రూ. 25000 చెల్లించాలి

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: ఇటీవల మండలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రైతులు సాగుచేసిన వివిధ రకాల పంట నష్టపోయిన ప్రతి రైతుకు 25,000 పంట నష్టపరిహారం అందించాలని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు మహదేవ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం సికేపల్లి మండలం సిపిఐ నాయకులు ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేశారని, నెల రోజులు పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు వేరుశనగ, టమోటా, బత్తాయి, మిరప తదితర పంటలు పూర్తిగా దెబ్బతిని, చేతికి దక్కకుండా పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. రైతులు పెట్టుబడుల కోసం చేసినప్పుడు తీర్చలేమన్న భయం తో ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. దేశానికి రైతే వెన్నెముక లాంటి వాడని అలాంటి రైతు లను ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు రూ 25 వేల రూపాయలు పంట నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ నాగరాజు, నాయకులు ముత్యాలప్ప, మహేంద్ర, మల్లికార్జున, నరసింహులు, రామ్మోహన్, ఉమా శంకర్, పోతన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వజ్రకరూరు మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలో మాజీ ఎమ్మెల్యే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలను ఆయన వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పథకం అర్హులైన లబ్ధిదా రులకు అందజేస్తున్నామన్నారు.

జేఎన్టీయూ ఎంసీఏ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర -జెఎన్‌టియుఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అక్టోబర్ -2022 సంవత్సరంలో నిర్వహించిన ఎంసీఏ నాల్గవ సెమిస్టర్ (ఆర్20) రెగ్యులర్ పరీక్ష ఫలితాలును సోమవారం విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యు యేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి, కంట్రోలర్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పలితాల కోసం జేఎన్టీయూ వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవచ్చు విద్యార్థులకు సూచించారు .

9న పీవీకేకేలో ప్రాంగణ నియామకాలు

విశాలాంధ్ర -జెఎన్టియుఏ: పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల లో ఈ నెల 9 న ఇండివిలేజ్ టెక్ సొల్యుషన్స్ సంస్థ ఆధ్వర్యం లో ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు పేర్కొన్నారు. 2020 నుండి 2022 సం. ఏదైనా డిగ్రీ పూర్తీ చేసుకున్న విద్యార్థులు డేటా ప్రాసెసింగ్ అనలిస్ట్ అర్హులని అన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ఛైర్మన్ పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, సూచించారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించండి

విశాలాంధ్ర-రాప్తాడు: ఎస్కేయూ, రాప్తాడు, ఆత్మకూరు మండలాల పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఇటుకలపల్లి సర్కిల్ సీఐ మోహన్ ను వైసీపీ రాప్తాడు వైసీపీ యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, జి. కొత్తపల్లి, పాలచెర్ల సర్పంచులు చంద్రకళచిన్నకృష్ణారెడ్డి, సుభాషిణిమధు, వైస్ ఎంపీపీ-2 వరలక్ష్మిరవి కోరారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఇటుకలపల్లి సర్కిల్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మోహన్ కు సోమవారం వారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర 3వ సభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-విడపనకల్లు: ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, కార్యదర్శి బాల రంగయ్య పిలుపునిచ్చారు. సోమవారం విడపనకల్ మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21,22 తేదీలలో గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర 3వ, మహాసభలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కిసాన్ సభ అధ్యక్షులు విజ్జు కృష్ణన్ హాజరవుతారన్నారు. కౌలు రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై వాటి పరిష్కరానికి సంబంధించిన అంశాల గురించి భవిష్యత్ కార్యాచరణ గురించి వివరిస్తారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కౌలు రైతులందరూ ఈ మహాసభలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కూరగాయల అంగళ్లకు స్థలకేటాయింపు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని వారపూసంత కూరగాయల అంగళ్లకు సోమవారం ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్, పంచాయతీ ఇ ఓ ఎర్రిస్వామి ఆధ్వర్యంలో లాటరీ పద్దతిలో స్థలకేటాయింపు చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే వారపు సంత సంతమార్కెట్ వీధిలోని రోడ్డుకి ఇరువైపులా అంగళ్ళు పెట్టుకొని వ్యాపారం కొనసాగించేవారు. రోడ్డులో ఎక్కువ గుంతలు పడి వర్షం పడినప్పుడు చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు దృష్టికి తీసుకరాగా సంతమార్కెట్ లో ఖాళీగా ఉన్నటువంటి కల్యాణమండపంలో అంగళ్ళ వ్యాపారులకి లాటరీ పద్దతిలో ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్, బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, పంచాయతీ కార్యదర్శి ఎర్రిస్వామి సమక్షంలో స్థలకేటాయింపు చేశామన్నారు. జూనియర్ సహాయకులు నాగరాజు, శ్రీనివాసులు, పామిశెట్టి నాగరాజు, పంచాయతి సిబ్బంది శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వలింటీర్లు జాగ్రత్తగా పని చేయాలి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పాల్తూరు గ్రామ పంచాయితీ పరిధిలోని గాజుల మాల్లాపురం గ్రామంలో వాలెంటర్లు వాటా విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన వార్తా శీర్షిక కు గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ స్పందించి సోమవారం గ్రామ పంచాయతీలో వాలెంటర్లు ప్రతి నెల పింఛన్లు పంపిణీ లో ఏలాంటి వాటాలు తీసుకోలేదు అని, బెంగళూరు నగరంలో ఉన్న వారు అనారోగ్యంతో వున్న వృద్దులకు అక్కడికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారని తెలిపారు. వాలెంటర్లు పింఛన్లు పంపిణీలో అవినీతి ఆరోపణలు లేకుండా పనిచేయాలని, భవిష్యత్తులో ఇలాంటి పునరావృతం కాకుండా చూసుకోవాలని తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర- ఉరవకొండ: అగ్రిగోల్డ్ బాధితుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఉరవకొండ తాహసిల్దార్ కు సిపిఐ, మరియు అగ్రిగోల్డ్ బాధితుల అసోసియేషన్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు చెన్న రాయుడు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వన్నూరు సాహెబ్, అగ్రిగోల్డ్ బాధితుల అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వర మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పరిష్కరిస్తామని, ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, అందులో భాగంగానే కంటి తుడుపు చర్యగా కొంతమందికి న్యాయం చేసినప్పటికీ మిగిలిన బాధితులకు న్యాయం చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. సిపిఐ నాయకులు మరియు అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

గుంతకల్లు : అగ్రిగోల్డ్ బాధితులను సత్వరమే పరిష్కరించాలని ఆత్మహత్యలు జరగకుండా కాపాడాలని సోమవారం గుంతకల్లు సిపిఐ నాయకులు తాహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో నిరసన చేపట్టారు. అనంతరం తాహసిల్దార్ బి.రామ్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ గుంతకల్లు నియోజకవర్గం వీరభద్రస్వామి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థ బాధితులకు ఆరు మాసాలలో పూర్తినాయం చేకూరుస్తామని కోర్టు విషయం సంస్థ సంగతి తాను చూసుకుంటానని గత ఎన్నికలలో ముఖ్యమంత్రి మాటిచ్చారని అందులో భాగంగానే 20వేల రూపాయలు బాధితులకు న్యాయం చేకూర్చినందుకు అభినందనలు తెలుపుతూ మిగిలిన బాధితులకు సత్వరం న్యాయం చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.దేవేంద్ర, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య,సిపిఐ నాయకులు మల్లయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్ నాయక్, వినోద్ కుమార్, అగ్రిగోల్డ్ బాధితులు వెంకటేష్, గౌరీ, జయమ్మ, రంగయ్య, మాదేవమ్మ ,రామలింగమ్మ ,లక్ష్మీ ,సుంకమ్మ ,నాగేశ్వరి ,లతా, మల్లికార్జున, రమాదేవి, జయలక్ష్మి, సువర్ణమ్మ ,సుంకమ్మ, తిమ్మప్ప, నాగరాజు, నసీమా, షాకీర్, శాంత రాజ్ పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చి నేటికీ బాధితులకు ఏజెంట్లకు న్యాయం చేయలేదని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అశ్వర్థ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం అగ్రిగోల్డ్ బాధితులతో కలిసి ఆర్డిఓ నిశాంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించి బాధితులకు న్యాయం చేయకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. బాధితులకు న్యాయం చేసే విధంగా ఆర్డీవో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అగ్రిగోల్డ్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ ఏఓని నియమించండి

విశాలాంధ్ర-గుంతకల్లు : మండలంలో రబి ఖరీఫ్ సీజన్లో 50 ఎకరాలలో పంటలు సాగు చేస్తున్నారని అగ్రికల్చర్ అధికారి లేనందున రైతులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణం రెగ్యులర్ ఏవో నియమించాలని సోమవారం సిపిఐ నాయకులు ఆర్డిఓ రవీంద్రాకి వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో రైతులకు 50 శాతం సబ్సిడీతో ఎరువులు పురుగుల మందులు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు స్పింగర్లు పైపులు వ్యవసాయ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వం నిషేధించిన ఎరువులు పిచికారి మందులు నకిలీ విత్తనాలు బ్లాక్ మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా ఫర్టిలైజర్ షాపులలో అధిక ధరలకు విత్తనాలు ఎరువులు పిచికారి మందులు అమ్ముతున్నారని వారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. వంక భూములను ఆక్రమించే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు,సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.దేవేంద్ర, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐటియుసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, సిపిఐ నాయకులు మల్లయ్య ,పుల్లయ్య ,నందు, గురుస్వామి, ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్ నాయక్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలపరిధిలోని కల్యం గ్రామంలో ఉన్న బాలమేదావి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను సోమవారం హెచ్ఎం. వన్నూరుస్వామి సమక్షంలో సోమలాపురం గ్రామ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు రహంతుల్లా, అంజి రెడ్డి తదితరులు సందర్శించారు. సోమలాపురం నుండి 40 మంది బాలబాలికలు విద్యాభ్యాసం కోసం బాల మేధావి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు వెళుతున్నారని ఆశ్చర్యానికి గురై తెలుసుకునడం కోసం పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. ఎందుకు మన గ్రామం నుండి ఇంత మంది విద్యాభ్యాసం కోసం కల్యం గ్రామానికి వెళ్తున్నారని, ఆ పాఠశాలకు ఉన్న ప్రత్యేకత ఏంటి అని తెలుసుకోవడం కోసం పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. అక్కడకు వెళ్లి కలియతిరిగి క్షుణ్ణంగ పరిశీలించి అక్కడున్న వాతావరణ పరిస్థితులు, పరిశుభ్రత, ఆహ్లాదకరమైన వాతావరణం, నాణ్యమైన విద్యాభ్యాసం, పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు, ఆటస్థలం, ప్రతి తరగతికి ప్రత్యేక గదలు, ప్రత్యేక బస్సులు, వాష్ రూమ్స్, విద్య బోధనలు ఎటువంటి రాజీ లేకుండా విద్యా బోధన, 20 లక్షల వరకు వెచ్చించి నూతనంగా ఏర్పాటు చేస్తున్న గదులు, చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. సోమలాపురం గ్రామానికి సంబంధించిన 40 మంది విద్యార్థులతో ముచ్చటించారు. వారిపై ప్రశ్నలు వర్షం కురిపించారు. వారు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం డి.హీరేహాల్ మండలంలో పదవ తరగతి విద్యార్థిని లకు మొదటి, రెండవ ర్యాంకు. రెండు ర్యాంకులు బాల మేధావి స్కూలుకు రావడం అక్కడ ఉన్న వాతావరణ పరిస్థితులు, పనిచేస్తున్న కరస్పాండెంట్ వన్నూరు స్వామి హెడ్మాస్టర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కృషి ఎనలేనిదని వారిని అభినందించారు.



ఓటరు నమోదులో అవకతవకలు జరగకుండా చూడండి

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓటరు నమోదులో అవకతవకలు జరగకుండా చర్యలు చేపట్టాలని పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాలరెడ్డి తహశీల్దార్ బి లక్ష్మీనాయక్ ను కోరారు. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామగోపాల్ రెడ్డి సోమవారం రాప్తాడులో ప్రచారం నిర్వహించారు. డిగ్రీ పూర్తయిన అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకునేలా చైతన్యం తీసుకురావాలని, అర్హులైన అభ్యర్థుల దరఖాస్తులు మాత్రమే ఓటరుగా ఆమోదించాలని ఆయన సోమవారం రాప్తాడు తహశీల్దార్ ను కలిసి చర్చించారు. అనంతరం అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందితోపాటు పలువురు డిగ్రీ అభ్యర్థులను కలిసి ఓటును అభ్యర్థించారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగుల పక్షాన పోరాటం చేసి అన్ని ఉద్యోగాల నోటిఫికేషన్ల విడుదలకు శాసనమండలిలో డిమాండ్ చేస్తానన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు కావస్తున్నా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా సీఎం జగన్ నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు సీఎం హోదాలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగుల కల నెరవేరుస్తారన్నారు. కార్యక్రమంలో డీటీ నరసింహ, ఈడీటీ మల్లికార్జున, టీడీపీ కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, బీసీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగలకుంట కిష్ట తదితరులు ఉన్నారు.

పుష్కలంగా వర్షాలతో రైతుల కళ్లల్లో ఆనందం

విశాలాంధ్ర-రాప్తాడు: వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి సీఎం జగన్ హయాంలో మూడున్నర ఏళ్ల నుంచి వరుణదేవుడు కరుణించి రాష్ట్రంలో విరివిగా వర్షాలు కురుస్తుండడంతో రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాప్తాడు మండలం ఎం.చెర్లోపల్లి చెరువు 40 ఏళ్ల తర్వాత నిండి మరువపారడంతో సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గంగపూజ చేశారు. చెర్లోపల్లి చెరువు కింద దాదాపు 280 ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగు చేయవచ్చన్నారు. ప్రతి చెరువుకూ, ప్రతి కాలువా నీళ్లు పారుతుండడంతో ప్రతి రైతు కళ్లల్లోనూ ఆనందం కనిపిస్తోందన్నారు. ఇప్పటికే మూడేళ్ళ నుంచీ పేరూరు డ్యాంలో పుష్కలంగా నీళ్లున్నాయన్నారు. 40 నెలల జగనన్న ప్రభుత్వ పాలనలో 30 నెలలు పాటు పీఏబీఆర్ కుడికాలవ, హంద్రీనీవా కాలువలు ప్రవహించాయన్నారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా రైతులంతా ప్రశాంతంగా ఉన్నారని, రైతులు, రైతు కూలీలకు పుష్కలంగా పనులు చేసుకుంటూ కుటుంబాలతో హాయిగా గడుపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, ఎంపీటీసీ బోగే లక్ష్మీదేవి, కన్వీనర్ జూటూరు శేఖర్ యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, మరూరు ఆది, రామచంద్రారెడ్డి పశుపుల శేఖర్ కపాడం ఆది, బుడగ నాగరాజు, నర్సింహగౌడ్, పోతన్న, కేశవయ్య, కృష్ణాపురం నారాంజి రవి పాల్గొన్నారు.



వైఎస్సార్ కాలనీకి రోడ్లు వేయండి

విశాలాంధ్ర ప్రెస్ క్లబ్-అనంతపురం : అనంతపురం ఆటోడ్రైవర్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం ఆధ్వర్యంలో కురుగుంట వైఎస్ఆర్ కాలనీ రోడ్లు వేయాలని నిరసన చేపట్టారు. కార్యక్రమానికి ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున హాజరై మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైయస్సార్ కాలనీ ఏర్పాటు చేశారు.ఇంతవరకు కాలనీ రోడ్లు వేయకపోవడం దారుణమన్నారు. 14 సంవత్సరాలుగా ఇక్కడ ఆటో డ్రైవర్లు,ఆటో డ్రైవర్లతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం ఓట్ల కోసం వచ్చి ఓట్లు వేయించుకునే గెలిచినారే తప్ప రోడ్లు వేసిన పాపాన పోలేదన్నారు. సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్తే సర్పంచ్ నిధులు లేవు మమ్మల్ని ఏం చేయమంటారని చేతులెత్తేశారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని తక్షణమే రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశలవారీగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, మనీ,నగర అధ్యక్షులు రమేష్,ఆటో యూనియన్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్దవడుగూరు మండలం ముప్పాల గుత్తి జనసేన పార్టీ జన సైనికుడు కే శివ శంకర్ కుటుంబానికి సోమవారం జనసేన పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షుడు కుందుర్పి నరసింహాచారి నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసైనికుడు కే.శివ శంకర్ తండ్రి వెంకటేష్ ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం అదే గ్రామానికి చెందిన జన సైనికుడు కే. జయరామ్ తనకు తెలియజేశారు. దీంతో దాతలు కుమ్మేత ప్రతాప్ రెడ్డి, మేదర మురళి,జయరామ్,ప్రసాద్, పెద్ది రాజుల సహాయ సహకారాలతో 25 కేజీల బియ్యం మూడు నెలల సరిపడే నిత్యవసర సరుకులు ఆ కుటుంబానికి అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో శివ శంకర్ రెడ్డి,పవన్ కళ్యాణ్,మధు, జయరామ్,రాజ శేఖర్, నాగేంద్ర, నాగార్జున, అశోక్, ప్రసాద్, రాజు, రంగస్వామి పాల్గొన్నారు.

వైభవంగా లక్ష దీపోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహల్ మండల పరిధిలోని శ్రీదరగట్ట గ్రామ వద్ద వెలిసిన శ్రీ స్వప్న ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం లక్ష దీపోత్సవం వైభవంగా జరిగింది సోమవారం కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా లక్ష దీపాలను వెలిగించి దీప మహోత్సవం నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించారు. సోమవారం ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, నిర్మల్సర్జన విష్ణు పారాయణం నిర్వహించి పూల అలంకరణ చేసి విశేష పూజలు జరిపించారు. రాత్రి ఏడు గంటలకు లక్ష దీపాలను వెలిగించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 11 వ తేదీన ఒంగోలు లో జరిగే రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఉరవకొండ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ శిక్షణార్థులు అయినా విద్యార్థులు రవి, షేకప్ప ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ ఎల్ నాగరాజు తెలిపారు. ఎంపికైన విద్యార్థులని సోమవారం శిక్షణ సంస్థ లో అభినందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ క్రీడా ఎంపికలు

విశాలాంధ్ర-రాప్తాడు: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రైజ్ మనీ ద్వారా నిర్వహిస్తున్న జగనన్న క్రీడా సంబరాలు-2022లో భాగంగా ఈనెల 9, 10 తేదీల్లో రాప్తాడు నియోజకవర్గం క్రీడా ఎంపికలు నిర్వహించనున్నామని ఎంపీడీఓ సాల్మన్, ఎంఈఓ మల్లికార్జున, హెచ్ఎం బి.నరసింహులు, పీడి ఎస్.కేశవమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో నివసిస్తూ 17 సంవత్సరాలు పైబడిన పురుషులు, మహిళలు వాలీబాల్ కబడ్డీ క్రీడా ఎంపికల్లో పాల్గొనవచ్చన్నారు. వివరాల కోసం 8099404427 నెంబరును సంప్రదించాలన్నారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం

విశాలాంధ్ర-బొమ్మనహల్: ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం బొమ్మనహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మహేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని బందూరు గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం జరిగింది. ఇందులో డాక్టర్ మహేశ్వరి మాట్లాడుతూ గ్రామంలో 56 మందికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. అలాగే అసాంక్రమిత వ్యాధులు ,బిపి,సుగర్, గర్భవతులు, బాలింతలు, వృద్దులకు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయటం జరిగింది. సమయానికి భోజనం, రోజు కొంత సమయం వ్యాయామం చేయడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం చేయాలని ప్రజలకు సూచనలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో టెన్త్ సూపర్వైజర్ యుగంధర్, రుక్మిణి, ఎం.ఎల్.హెచ్.పి నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన్, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 08, నవంబర్ 2022

మున్సిపల్ ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న కృష్ణ పై ఆదివారం వార్డు కౌన్సిలర్ జెసిబి రమణ దాడి చేయడం పట్ల నల్ల బ్యాడ్జీలతో సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మున్సిపల్ ఉద్యోగస్తులతో పాటు కమిషనర్ మల్లికార్జున కూడా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ధర్మవరం మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ ఆనంద్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అధికారులు పనిచేస్తున్నప్పుడు విధులకు ఆటంకం చేయడం చట్టరీత్యా నేరమని, దుర్భాషలాడుతూ అసభ్య పదజాలంతో దూషిస్తూ భయాందోళనకు గురి చేయడం సమంజసం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్ రాజ్, కార్యదర్శి ఆసిఫ్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, మున్సిపల్ ఆఫీస్ మేనేజర్ ఆనంద్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సత్యనారాయణ, టిపిఓ రహిమాన్ లతోపాటు కార్యాలయ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: అగ్రిగోల్డ్ బాధితుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీపీఐ నితెలియజేస్తుఆనంతరం అనంతపురం తాహసిల్దార్ శ్రీధర్ కు సిపిఐనగర, సమితి,కార్యదర్శి శ్రీరాములు ,అగ్రిగోల్డ్ బాధితుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నారాయణప్ప వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగరకార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అందులో భాగంగానే కంటి తుడుపు చర్యగా కొంతమందికి న్యాయం చేసినప్పటికీ మిగిలిన బాధితులకు న్యాయం చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చెయ్యాలని లేని పక్షంలో గతంలో జరిగిన ఆత్మహత్యలే పునరావృతం అవుతాయని ఆలాంటి సంఘటనలు జరగకుండా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర జాయింట్ సెక్రెటరీ రమణయ్య సహాయ కార్యదర్శి అలిపిర ఏఐవైఎఫ్ నాయకులు సంతోష్ నాయకులు రాజేష్ మోహన్ నాగప్ప మునాఫ్ ,అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ సర్వీస్

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల పరిధిలోని దుద్దే బండ గ్రామం నందు సోమవారం గుట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గిరిధర్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ సర్వీస్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ గౌతమి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం 104 సర్వీసులు ఫ్యామిలీ కాన్సెప్ట్ పద్ధతిలో ప్రవేశపెట్టడం శుభపరిణామం, గ్రామంలోని బాలింతలు షుగర్ వ్యాధి, బీపీ రోగాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను సరఫరా చేశారు. 104 డాక్టర్ ఉషా, సిహెచ్ఓ భారతమ్మ,ఎంఎల్ఓ శ్రావణి, కృష్ణవేణి,సూపర్వైజర్లు రంగమ్మ,హెల్త్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల పరిధిలోని వివిధ పాఠశాలలను మరియు జూనియర్ కళాశాల నందు డిగ్రీ కళాశాల నందు ప్రభుత్వ కార్యాలయం నందు సోమందేపల్లి మండలంలోని సోమవారం వైయస్ఆర్ టిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు పట్టబద్రులదానికి వెన్నపూసరవెంద్రారెడ్డికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాంచంద్రారెడ్డినీ వచ్చే ఎన్నికలలో తమ మద్దతు తెలిపి గెలిపించాలని కోరుతూ విరామ సమయంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులను కలిసి ప్రచారం నిర్వహించారు. రఘునాథప్ప,విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కాడిశెట్టి,శ్రీనివాసులు,జిల్లా వైయస్ఆర్టిఎఫ్ అధ్యక్షులు నారాయణస్వామి,జిల్లా కౌన్సిల్ మెంబర్,సహ ప్రధాన ఉపాధ్యా యులు వేణుగోపాలచార్యులు,వెంకటశ్రీనివాసులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జోరుగా దొంగతనాలు పట్టించుకోని పోలీసులు

విశాలాంధ్ర-ఓబుల్ దేవర చెరువు : మండల పరిధిలో ఆదివారం రాత్రి తంగేడిగుంట గ్రామపంచాయతీ లింగాలవారిపల్లి లో దాదాపు 15 మంది రైతులకు సంబంధించిన వ్యవసాయ బోర్లలో కేబుల్ చోరీకి గురి అయినట్లు వారు విశాలాంధ్ర కు తెలిపారు. తాము ఎంతో కష్టపడి వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నామని, అలాంటి తరుణంలో దొంగలు ఈ విధంగా మా వ్యవసాయ బోర్లకు సంబంధించిన కేబుల్ వైర్ ను చోరీ చేయడంతో తాము దిక్కుతోచలేని పరిస్థితిలో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేసినారు. లింగాలపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు వెంకట్ రాముడు మాట్లాడుతూ తాము ఎంతో కష్టాలు చేసి బోర్లు వేసుకుని తీర పంట పండించే సమయంలో దొంగలు ఈ విధంగా చేయడంతో తాము దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సవితమ్మకు సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు సోమవారం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత ఇంటిపై సిబిఐ అధికారులు సోదాలు నిర్వహించిన సంగతి తెలుసుకొని పెనుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి గోరంట్ల, పరిగి, రొద్దం, సోమందేపల్లి, పెనుకొండ మరియు జిల్లా వ్యాప్తంగా ఆమె అభిమానులు తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు సవిత ఇంటికి వచ్చి సిబిఐ దాడులు గురించి వివరాలు అడిగి తెలుసుకుని, తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుపుతూ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, భయపడాల్సిన పనిలేదని, వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు గురించి కొద్ది రోజులు ఓపిక పట్టాలని,మంచి రోజులు వస్తాయని నాయకులు, కార్యకర్తలు ఆమెకు భరోసా కల్పించారు. ఆమెను కలుసుకోవడానికి పంచాయతీల వారీగా, గ్రామాల వారీగా కార్యకర్తలు ఎక్కువమంది వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులను ఆర్థికంగా దెబ్బతీయడానికి ఇటువంటి కుట్రలు చేస్తున్నారని, కావున వైసిపి వారు ఎన్ని కుట్రలు చేసినా రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయ దుందభి మోగించడానికి సిద్ధంగా ఉన్నామని, అధైర్య పడకుండా కార్యకర్తలకు అండగా ఉండాలని మేము కూడా మీకు తోడుగా ఉంటామని నాయకులు కార్యకర్తలు తెలిపారు.

ఉరివేసు కొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ఓబుల్ దేవర చెరువు: కొత్తపల్లి గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ మృతి చెందాడు. తండ్రి రమణప్ప తెలిపిన వివరాల మేరకు నిన్నటి దినం ఉదయం 11 గంటల కు ఇంటి నుండి వెళ్ళిపోయి సోమవారం ఉదయం 6:30 గంటలకు వారికి సంబంధించిన పొలాలలో ఉరివేసుకొని చనిపోయి ఉండినాడు. అయితే మృతుడి తండ్రి అయిన రమణప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతడికి కడుపునొప్పి సమస్య ఉందని, రాబడిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించడం అయినది

ముగిసిన ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని సాంస్కృతిక మండలిలో ఈనెల రెండవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు ఆరు రోజులు పాటు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ క్యు ప్రెషర్ వైబ్రేషన్ అండ్ మ్యాగ్నెటిక్ తెరఫీ ఉచిత వైద్య శిబిరం సోమవారముతో విజయవంతంగా ముగిసిందని రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమూర్తి, రామకృష్ణ ,కోశాధికారి జయసింహ పేర్కొన్నారు. ఈ శిబిరం ఉదయం తో పాటు సాయంత్రం కూడా మొత్తం 470 మందికి వైద్య చికిత్సలను రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఆర్కే శర్మ, సహాయకులు పవన్ కుమార్లచే అందించడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి రోటరీ క్లబ్ వారు డాక్టర్ శర్మాను పవన్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. రోటరీ క్లబ్ అనేది పేద ప్రజలకు సేవ చేయుటకే ఉందని వారు తెలిపారు. పెద్దారెడ్డి, సుదర్శన్ గుప్తా,మనోహర్ గుప్తా, నాగభూషణం, శివయ్య, నరేందర్ రెడ్డి, రమేష్ బాబు,శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు వైసిపి ప్రభుత్వం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ నందు సోమవారం 17వ వార్డు నారాయణమ్మ కాలనీ నందు రాష్ట్ర ప్రభుత్వము ఎంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ పాల్గొని ప్రతి గడపకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ వెళ్తున్న సమయంలో కాలనీలో డ్రైనేజ్ సౌకర్యం లేదని, అక్కడక్కడ గుంతలు పడి వర్షపు నీరు మురికి నీరు నిలబడుతున్నదని,కూడా ఇబ్బందులకు గురవుతున్నామని,దీనివలన దోమలు ఎక్కువవుతున్నాయని,అలాగే కాలనీ సమీపంలో ఉన్న వంకలు వర్షాలకు ఉట రావడం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజల విన్నవించారు. అధికారులను వెంటనే పిలిపించి డ్రైనేజ్ సౌకర్యం కల్పించాలని, వాటికి నిధులు మంజూరు చేయుటకు సిద్ధంగా ఉన్నామని, ఇటువంటి అసౌకర్యాలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రం నందు గర్భవతులకు సంపూర్ణ పోషక పదార్థాలను అందజేశారు. 17వ వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు, మున్సిపల్ చైర్మన్ హెూమర్, వైస్ చైర్మన్ జయశంకర్ రెడ్డి,సునీల్,ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి, జడ్పిటిసి శ్రీరాములు, మండల వైస్ ఎంపీపీ రామాంజనేయులు, అగ్రి ఛైర్మెన్ కొండల రాయుడు,టౌన్ కన్వీనర్ నరసింహులు, తాహసిల్దార్ సువర్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివశంకరప్ప, విద్యుత్ శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉద్యోగిపై దాడి చేసిన కౌన్సిలర్ను వెంటనే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని మున్సిపల్ ఉద్యోగి కృష్ణాపై ఆదివారం విధుల్లో ఉన్న అతనిపై దాడి చేసి అమానుషంగా ప్రవర్తించి న వార్డు కౌన్సిలర్ జెసిబి రమణపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ అధికార అహంతో వైసీపీ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు, దౌర్జన్యాలు చేయడం దారుణం అన్నారు. నేడు వైసిపి నాయకులు ప్రజల పైన తమ మాట వినని ప్రభుత్వ ఉద్యోగుల పైన దాడులు దౌర్జన్యాలు చేయడంపై వారు తీవ్రంగా మండిపడ్డారు. ఉద్యోగిపై దాడి చేయడంతో పాటు నోటీసులను చించి వేసి, విధులకు ఆటంకం కలిగించి భయాందోళనకు గురి చేయడం ఆశామాషి కాదని, కౌన్సిలర్ పై వెంటనే చర్య గైకొనాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉద్యోగి కృష్ణ పై దాడి చేయడం దుర్మార్గమైన చర్యగా వారు ఖండించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం కార్యదర్శి వెంకటనారాయణ, శ్రీధర్, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూపర్వైజర్ పోస్టులు నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-కదిరి: కదిరి ఐసీడీఎస్ పడమర ప్రాజెక్టు పరిధిలో ఇన్చార్జ్ సూపర్వైజర్ల పోస్టులు నిలుపుదల చేయాలని, రెగ్యులర్ సూపర్వైజర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయు) ఆధ్వర్యంలో కదిరి వేస్ట్ ప్రాజెక్టు వద్ద ధర్నా చేపట్టి అనంతరం సిడీపీఓ వరలక్ష్మి వినతిపత్రం అందజేశారు. సిఐటియు నాయకులు జగన్మోహన్,హరినాథ్ రెడ్డి,ముస్తాక్,ఫైరోజ్,అంగన్వాడి యూనియన్ నాయకురాల్లు మాబున్నిషా, రంగమ్మ,సుజాత,సరోజ,సువర్ణ,లక్ష్మీదేవి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సూపర్వైజర్ల రాత పరీక్షలో అక్రమాలు జరిగాయని అనేకమంది కోర్టుకు వెళ్లడం జరిగింది. అయితే కోర్టు తీర్పు రాకముందే ఇంచార్జ్ సూపర్వైజ ర్లను,తీసుకుంటున్నామంటూ ఆర్డర్లు ఇవ్వడం సరైంది కాదన్నారు. మేడ్జ్ సెంటర్లు లేకపోయినా ఇప్పుడు సెంటర్లను మేడ్జ్ చేసి తాత్కాలిక సూపర్వైజర్లను నియమించడం సరికాదన్నారు. రెగ్యులర్ సూపర్వైజర్ల నియామక ప్రక్రియ కోర్టులో ఉన్నందున కోర్టు తీర్పు వచ్చేవరకు ఇంచార్జ్ సూపర్వైజర్ల నియామకాలను ఆపాలని,ఇచ్చిన ఆర్డర్స్ వెనక్కి తీసుకొని పారదర్శకంగా, గ్రేడ్ 2 సూపర్వైజర్ పోస్టులు సీనియార్టీ ప్రకారం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఇతరులను ఎస్టి జాబితాలో చేర్చితే సహించేది లేదు

విశాలాంధ్ర-పుట్టపర్తి: బోయ, బెంతు, ఒరియా తదితర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చితే సహించేది లేదని రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు ఉధృతం చేస్తామని గిరిజన,ఎరికల సంక్షేమ సంఘాలు హెచ్చరించాయి. సోమవారం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఎరికల సంఘం నాయకులు స్థానిక సత్యమ్మ గుడి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. సియం డౌన్ డౌన్, జీవో 52ను రద్దు చేయాలి అంటూ నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ముందు బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎరుకల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిరంజీవి రాష్ట్ర కార్యదర్శి దేవంకొండ ఉమాశంకర్,అనంతపురం, సత్యసాయి జిల్లాల అధ్యక్షులు సాకే గోవిందు, బిజిలి గంగులప్ప మాట్లాడుతూ,గిరిజన ఎరికల కులస్తులు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన ఎలాంటి అభివృద్ధి చెందలేదన్నారు. అన్ని విధాల అభివృద్ధి చెందిన బోయలను యస్ టి జాబితాలో చేర్చితే తాము తీవ్రంగా నష్టపోతామన్నారు. ముఖ్యమంత్రి తమ సంఘాల నాయకుల తో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే 52 జీవోను రద్దు చేసి ఇతర కులాలను చేర్చే ఆలోచనలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ బసంత్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు ఎరికల శంకర్, వెంకట రాముడు, ఎరికల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శారదమ్మ, హరిలాల్ నాయక్, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ముత్యాలప్ప, కె బి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ను కలిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: పట్టబద్రుల ఓటరు నమోదు కార్యక్రమం ఆఖరి రోజు కావడంతో ముదిగుబ్బ మండల తాహసిల్దార్ నాగేంద్రను టీడీపి పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డి కలిశారు. ఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలో కొంతమంది తాహసిల్దార్లు కొంతమంది బిఎల్వోలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి జారీ చేసినటువంటి ఆదేశాలను పట్టించుకోకుండా పట్టబద్రుల ఓటర్లను ఇబ్బందికి గురి చేస్తున్నారని,అదేవిధంగా మీరు ఎందుకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఇచ్చినటువంటి ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని,మండల తాహసిల్దార్ నాగేంద్రని ప్రశ్నించగా మండల తహసిల్దార్ నాగేంద్ర ఉలుకుపలుకు లేని సమాధానాలు చెప్పడంతో మరియు ఆయన పట్టభద్రుల ఓటర్ల పై ఆయన వ్యవహరిస్తున్న తీరు విచిత్రంగా ఉందని,అదేవిధంగా మీరు వ్యవహరిస్తున్న తీరుపై మేము జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేస్తామని విలేకరుల సమావేశంలో అయన పేర్కొన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు తుమ్మల మనోహర్,జిల్లా బీసీ సెల్ కార్యదర్శి గోసల కృష్ణమూర్తి యాదవ్,హిందూపూర్ పార్లమెంట్ మైనార్టీ అధికార ప్రతినిధి మహబూబ్ పీరా,మండల బీసీ సెల్ అధ్యక్షులు గద్దమోహన్,మల్లెల నారాయణస్వామి,చికెన్ తిరుపాలు,కొలసానిపాల్గొన్నారు.

చేనేత కార్మికుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పార్థసారధి నగర్ కు చెందిన తాడిమర్రి దామోదర్ (43) అప్పుల బాధ తాళలేక ఆదివారం అర్ధరాత్రి సమయంలో తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంధువులు పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు తాడిమర్రి దామోదర్ మగ్గం వేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడు. కరోనా సమయములోనూ, తదుపరి ముడి సరుకులు అధికంగా ధరలు పెరగటం వలన, నేసిన చీరకు గిట్టుబాటు ధర రాకపోవడంతో తెలిసినా తెలియని చోటల్లా దాదాపు 5లక్షల వరకు అప్పు చేశాడని తెలిపారు. అనునిత్యం అప్పు ఎలా తీర్చాలో తెలియక మదనపడేవాడని తెలిపారు. తుదకు జీవితం మీద విరక్తి పొంది అప్పు తీర్చలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తెలిపారు. మృతునికి భార్య లక్ష్మి కాంత తో పాటు కుమారుడు తరుణ్ సాయి, కుమార్తె సుజశ్రీ కలరు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు, బంధువులు ప్రభుత్వాన్ని కోరారు.

ఓటరు నమోదును వేగవంతం చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎంపీటీసీ లక్ష్మీఎర్రగుంటప్ప, మాజీ సర్పంచ్ తిమ్మేగౌడ పేర్కొన్నారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండలంలోని కాకీ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ఓటర్లకు అవగాహన కల్పించి నమోదును వేగవంతం చేశారు. వైకాపా ఎమ్మెల్సీ పట్టుభద్రులు అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

9న క్రీడా సంబరాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నియోజకవర్గ వ్యాప్తంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 9వ తేదీన జగనన్న క్రీడా సంబరాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం శైలజ తెలిపారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కబాడీ, వాలీబాల్, క్రికెట్ అను క్రీడలను నిర్వహించబడునని తెలిపారు. 17 సంవత్సరాలు పైబడిన వారు పురుషులు స్త్రీలు కూడా పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనేవారు జగనన్న స్పోర్ట్స్ క్లబ్ అనే యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. తదుపరి క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. క్రికెట్ కిట్టు సొంతంగా తమరే తీసుకొని రావాలని వైట్ అండ్ వైట్ యూనిఫారంలో తప్పక రావాలని తెలిపారు. ఈ క్రీడలు ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిచే ప్రారంభించబడునని తెలిపారు. తదుపరి అతిథులుగా మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల జడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ, స్పోర్ట్స్ డైరెక్టర్ ఓబిరెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ నవీన్ కుమార్ ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర ఇతర పీడీలు కూడా పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9866310226 కు గాని 8309888768 కు సంప్రదించాలన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నల్ల చెరువు రూరల్: మండల పరిధిలోని దేవిరెంటి పల్లి లో భాస్కర్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ను సోమవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన మంచి నీటి సరఫరా చేయాలన్న మంచి ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన భాస్కర్ రెడ్డినీ అభినందించారు. ఎంపీపీ రమణారెడ్డి వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సర్పం చుల సంఘం మండల అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి,బిసి కార్పొరేషన్ డైరె క్టర్ దశరథ నాయుడు,సింగల్ విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, టెంపుల్ చైర్మన్ యనమల ఆనంద్ రెడ్డి,బట్టి హైదర్ వలి,లోటరి మౌలాలి,నాజీర్ పాల్గొన్నారు.

కుమ్మనాధేశ్వరునికి విశేష పూజలు

విశాలాంధ్ర-సికెపల్లి: రాప్తాడు నియోజకవర్గం సికేపల్లి మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో వెలిసిన గుమ్మనాథేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి సోమవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం,రుద్రాభిషేకం,అర్చనతో కనుముక్కలలో గుమ్మనాతేశ్వర స్వామి దీప పూజలు జరిగినవి విశేషించి చాలామంది భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

9న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 9న ఉదయం 11 గంటలకు సర్వసభ సమావేశం ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సిద్ధారెడ్డి తెలిపారు. మండలంలోని అభివృద్ధి పనుల పైన సమస్యల పైన చర్చించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖలఅధికారులు,ఎంపీటీసీలు,సర్పంచులు పాల్గొన్నాలన్నారు.

సిపిఐ కార్యకర్త ఇంట్లో వేడుకలు

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణము నందు శ్రీకృష్ణదేవరాయ కాలనీ నందు సోమవారం సిపిఐ కార్యకర్త నిజాం ఇంటి నందు గార్మి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీలో అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు,మండల కార్యదర్శి నరసింహ, మల్లికార్జున,వెంకట్రాముడు,కిష్టప్ప,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-కదిరి: కదిరి పట్టణంలోని స్పేస్ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నూతన ఏర్పాటు చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఉపేంద్ర హాజరై మాట్లాడుతూ రాష్ట్ర కేంద్రం ప్రభుత్వాలు విద్యార్థులకి అందని ద్రాక్ష లాగ చేసేవిదంగా ఎన్ఈపి పాలసీని తీసుకొస్తున్నాయని, ఈ విధానానికి విద్యార్థి లోకమంతా వ్యతిరేకంగా పోరాటాలు చెయ్యాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర ఉద్యమం లో ఏఐఎస్ఎఫ్ నాయకులు పోరాడి ఎంతో మంది ప్రాణం త్యాగాలు చేసిన ఘనమైన చరిత్ర కలిగి ఉందని తెలిపారు. అనంతరం కళాశాల నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు జీవన్ కృష్ణ, ఉపాధ్యక్షులు సాదిక్, రమణ, ఆదర్శ్, ప్రధాన కార్యదర్శి బన్నీ, సహాయ కార్యదర్శి, కిరణ్య గౌడ్, వందు కిషోర్,కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు,షాహిద్, హసేన్ అఫ్రిద్ ఖాన్, జావిద్, ఆనంద్ కుమార్, షరీఫ్, షాహిల్, రేవంత్, బాబావాలి,యూసుఫ్, గోవర్ధన్,బషీర్,నబి ఖాన్,అనాస్,రియాజ్ తదితరులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజవర్గక అధ్యక్షుడు, టిప్పు సుల్తాన్,నియోజవర్గ సహాయ కార్యదర్శి జనార్ధన్, వెంకటగిరి అనిల్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో కరాటే విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఈనెల 4వ తేదీ నుంచి ఆరవ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపిలో జరిగిన అమృత్ గార్డెన్లో బోడోకాన్ కరాటే ఇంటర్నేషనల్ 41 జాతీయ సాయి కరాటే పోటీలు మూడు రోజులు పాటు జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో ధర్మవరం మల్టీ స్టార్ ఆల్ ఇండియా బుడోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు తమ ప్రతిభను చాటారని కరాటే మాస్టర్ ఇనాయత్ భాషా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కరాటే పోటీల్లో 1800 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని, ఇందులో 16 రాష్ట్రాలు పాల్గొనడం జరిగిందని ఏపీ ఆంధ్రప్రదేశ్ తరఫున ధర్మవరం మల్టీ స్టార్ ఆల్ ఇండియా బుడోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారనీ తెలిపారు. కరాటేలో ప్రతిభ చాటిన వారిలో పి మహీధర్ కట్ విభాగంలో, వి యేసు రాజు, జే. నిశాంత్ సాయి, ఎస్.షాహీర్ కట విభాగములో బ్రాంచ్ మెడల్, మోక్షిత్ కుమార్ బ్రాంచ్ మెడల్, అలాగే కుమ్మితే ఫైట్ విభాగంలో పి. మహిధర్ బ్రాంచ్ మెడల్, నిశాంత సాయి బ్రాంచ్ మెడల్, సాహిర్ బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగిందన్నారు. ఈ కరాటే విద్యార్థులు అందరినీ బుడోకాన్ కరాటే ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ హనుమంతరావు అభినందిస్తూ, మంచి చదువులు కూడా కొనసాగించాలని తెలిపారు. తదుపరి బుడోకాన్ కరాటే డో ఇంటర్నేషనల్ చైర్మన్ సుమన్ తల్వార్ కూడా ఇనాయత్ భాషను ధర్మవరం కరాటే విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.